# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం ၊ 15 డిసెంబర్ 2024 ၊ ■ 11 పేజీలు


## కామన్ డైట్ విద్యార్థుల
# భవిష్యత్ కోసమే
### జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా

■ తప్పు చేస్తే చర్యలు తప్పవు ■ పదేళ్లు బీఆర్ఎస్ రెసిడెన్షియల్స్‌ను నిర్లక్ష్యం చేసింది

■ మేము అధికారంలోకి వచ్చాక డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచాం ■ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క

■ పౌష్టికాహారం అందించేలా డైట్ కార్యక్రమం ■ ఉట్నూర్, నిర్మల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

■ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కలెక్టర్లు, ఎస్పీ, అధికారులు..

జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, మహిళ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఉట్నూర్, నిర్మల్ జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, భవనాల ప్రారంభోత్సవం కార్యక్రమాలకు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ విఠల్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణ, కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ స్వాగతం పలికారు. మండలంలో పంచాయితీరాజ్, ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శంభూగూడ నుంచి శివనూర్ గ్రామం వరకు, లక్కారం నుంచి చింతగూడ వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శంకు స్థాపన చేశారు. అనంతరం కడెం మండలం గంగాపూర్ వాగుపై 22 కోట్ల 15లక్షలతో నూతనంగా నిర్మించనున్న వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎంతో కృషి చేయారని వంతెన నిర్మాణానికి దశాబ్ద కాలంగా ఎదురుచూసిన గిరిజన ప్రజల కలను ప్రజా ప్రభుత్వం సహకారం చేసిందన్నారు.




# పంజా విసిరిన చిరుత

■ డెడ్రాలో మహిళపై చిరుత దాడి ■ భయాందోళనలో ప్రజలు

■ ఘటనపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి ■ బాధిత మహిళకు భరోసా..

■ మహిళపై చిరుత పులి దాడిపై స్పందించిన మంత్రి సురేఖ

■ చిరుత దాడి నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం



## మల్టీ జోన్-1లో
# ఐదుగురు సీఐల బదిలీ

■ ఉమ్మడి జిల్లాలో ముగ్గురికి పోస్టింగ్

■ ఉత్తర్వులు జారీ చేసిన ఐజీ

## గ్రూప్-2 పరీక్షలకు
# పకడ్బందీ ఏర్పాట్లు

■ నేడు, రేపు పరీక్షలు

■ 300 మంది సిబ్బందితో బందోబస్తు

■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

# లోక్ అదాలత్‌కు విశేష స్పందన

■ రాజీమార్గమే.. రాజమార్గం ■ 1,771 కేసుల పరిష్కారం

■ 334 ఎఫ్ఐఆర్,1373 డ్రంకెన్ డ్రైవ్‌లో జరిమానా ద్వారా విముక్తి..

■ మంచిర్యాలలో 5,500 కేసులు పరిష్కారం ■ చెన్నూరులో 470

■ పాల్గొన్న న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు












## ఆనాడు బాండ్ రాసిచ్చారు..
# నేడు మాట నిలబెట్టుకొన్నారు..!




కడెం నది పరవళ్లు తొక్కుతు గంగాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజల రాక పోకలకు అడ్డంకిగా మారింది. వాగుపై బ్రిడ్జి నిర్మించాలని దశబ్దాలా నుంచి అక్కడి ప్రజలు అనేక పోరాటాలు చేశారు. రాజకీయ నాయకులను నిలదీశారు. అయినా ఫలితం లేకుండపోయింది. అనేక మంది ఎమ్మెల్యేలు మారిన పరిస్థితి మారలేదు. ఈ నేపథ్యంలోనే గత ఏడాది శాసనసభ ఎన్నికలు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వెడ్మ బొజ్జు పటేల్ ఆ గ్రామానికి వెళ్లారు. అయితే షరా మామూలుగానే గ్రామస్థులు బ్రిడ్జి సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇస్తే ఊరు ఊరంతా మీ వెంట ఉంటామని అందుకు లిఖిత పూర్వకంగా బాండ్ పేపర్ రాసివ్వాలని షరతు పెట్టారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడే వెడ్మ బొజ్జు పటేల్ వెంటనే స్పందించారు. వంద రూపాయల స్టాంప్ పేపర్‌పై రాసిచ్చారు. తాను గెలిచిన ఏడాదిలోనే బ్రిడ్జి నిర్మాణనికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్థానని హామీ ఇచ్చారు. అనుకున్నట్టే మాట నిలబెట్టుకొన్నారు. ప్రభుత్వంతో చర్చలు జరిపి, క్షేత్ర స్థాయి పరిస్థితులు వివరించి బ్రిడ్జి నిర్మాణానికి రూ.22కోట్ల 15 లక్షలు మంజూరు చేయించారు. శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాది కాలంలోనే మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును గ్రామస్థులు అభినందించారు. బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి, అధికారయంత్రాంగంతో రావడంతో గ్రామస్థులు పులకరించిపోయారు.

■ రూ. 22 కోట్ల అంచనాతో గంగాపూర్ బ్రిడ్జి నిర్మాణనికి శంకుస్థాపన చేసి భేష్ అనిపించుకొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

■ వంతెన నిర్మాణం కోసం దశాబ్ద కాలంగా ఎదురుచూసిన గిరిజన ప్రజల కలను సహకారం చేసిన మడమతిప్పని నేత వెడ్మ బొజ్జు










# కామన్ డైట్ విద్యార్థుల భవిష్యత్ కోసమే

## విద్య, వైద్యానికి పెద్ద పీట - పదేళ్లు బీఆర్ఎస్ రెసిడెన్షియల్స్‌ను నిర్లక్ష్యం చేసింది - ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు

**లక్షెట్టిపేట, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కామన్ డైట్ మెనూ చార్జీల పెంపు ప్రోగ్రాం ను జిల్లా కలెక్టర్ తో హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహార లోపం ఉండకూడదని డైట్ మెనూను కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదివి ఉత్తమ పౌరులుగా తయారవ్వాలన్నారు. 40% శాతం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో విద్యార్థుల ఇబ్బందులను తొలగించడం జరిగిందన్నారు. అనంతరం వసతి గృహంలో పరిసర ప్రాంతాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తూ, భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా? వైద్యం ఎలా అందిస్తున్నారో? విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఆశ్రమ, గురుకుల తదితర పాఠశాలల్లో నూతన మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించాలన్నారు. భోజనం విషయంలో నాణ్యత పోలిస్తే సహించేది లేదన్నారు. పౌష్టికాహారాన్ని అందించి విద్యార్థుల సంక్షేమాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన మెనూ ప్రకటించిందని,ప్రతిరోజు వివిధ రకాలైన మెనూను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం భారీగా పెంచడంతో పాటు విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డీ సీ ఓ సంజీవ్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లనాగభూషణం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రేమ్ చంద్,వైస్ చైర్మన్ ఆరీఫ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామగిరి బానేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి, పాఠశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి, ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు,నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్




**బోథ్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రానికి ఇన్చార్జి మంత్రి సీతక్క పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మంత్రి సీతక్క వస్తున్న నేపథ్యంలో శనివారం రైతులు, బీఆర్ఎస్ నాయకులు రుణమాఫీ పై నిలదీస్తారని ముందస్తు సమాచారంతో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ గొర్ల సురేందర్ యాదవ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, రైతు మండల అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్ ఉన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం

**భైంసా, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
గత రెండు నెలల నుండి భైంసా మండలంలోని దేగాం గ్రామంలో వేర్వేరు కారణాలతో పదిమందికి పైగా ఆత్మహత్యలకు పాల్పడడం, వేర్వేరు కారణాలతో పలువురు మృతి చెందడంతో 12 మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. అన్ని పేద కుటుంబాలు కావడంతో ఇంటింటికి వెళ్లి వారిలో మనోధైర్యాన్ని నింపి, నేనున్నానని భరోసా కల్పించారు. ఆత్మహత్యలకు కారణాలేంటో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఆయన తెలిపారు. గ్రామంలో ఆయన కాలినడక బాట పట్టి తిరిగారు. పేద కుటుంబాలకు పరామర్శించి, భరోసా కల్పించడం పట్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఎమ్మెల్యే పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పేద కుటుంబాలకు ఎమ్మెల్యే పటేల్ తన వంతుగా సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట బిజెపి నియోజకవర్గ నాయకులు భీంరావ్, వెంగల్ రావ్, సుష్మ రెడ్డి ఉన్నారు.



# పీడీఎస్ బియ్యం స్వాధీనం..

**బెజ్జూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలం కృష్ణపల్లి పెద్దవాగు సమీపంలో 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం రాత్రి పట్టుకున్నట్లు బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ తెలిపారు. మహారాష్ట్రకు బులోరా వాహనంలో 15 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఎండీ నౌషాద్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# రోడ్లపై వ్యాపారం చేస్తే చర్యలు..



**భైంసా, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
దుకాణ నిర్వాహక దారులు రోడ్ల పై తమ వ్యాపారాన్ని ఉంచి నడిపితే చర్యలు తప్పవని పట్టణ సీఐ గోపీనాథ్ అన్నారు. నిర్వాహకులు రోడ్ల పై తమ వ్యాపారానికి సంబంధించిన వస్తువులను ఉంచి పాదాచారులు, పార్కింగ్ వాహనదారులకు ఇబ్బంది కలిగించద్దని అన్నారు. శనివారం ఉదయం పట్టణ మార్కెట్ ఏరియాలో సిబ్బందితో కలిసి రౌండ్స్ నిర్వహించారు. దుకాణ సముదాయాలు బయట ఉంచడం పై ట్రాఫిక్, సంబంధిత ఇబ్బందులపై అవగాహన కల్పించారు.

# నాణ్యమైన భోజనం అందించాలి

**లోకేశ్వరం, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచినందున విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అధికారుల హాస్టళ్ల సందర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం లోకేశ్వరం మండల కేంద్రంలో గల బీసీ, ఎస్సీ హాస్టళ్లను ఆయన తహసీల్దార్ మోతీరామ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం పక్షం రోజులకు ఒకసారి తహసీల్దార్ హాస్టళ్లను ఆకస్మికంగా సందర్శిస్తారని, ఆహారంలో నాణ్యత లోపిస్తే చర్యలు చేపడతామని తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజూ సాయంత్రం గుడ్లతో పాటు పండ్లు ఇవ్వాలని సూచించారు. హాస్టళ్ల లో ప్రత్యేక ట్యూటర్స్‌ను నియమించి తరగతులు నిర్వహించాలని కోరారు. ఆహారంలో నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.



# లోక్ అదాలత్‌కు విశేష స్పందన..

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



**ఆదిలాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
జిల్లా కోర్టు శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి భారీ స్పందన వచ్చిందని ఎస్పీ గౌస్ ఆలం పేర్కొన్నారు. పోలీసు ముఖ్య కార్యాలయం నుంచి ఆయన మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గం అని ప్రజలు రాజీపడ్డారని తెలిపారు. జిల్లాలో మొత్తం 1732 కేసులు పరిష్కరించినట్టు తెలిపారు. మరో 39 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 8,46,764 డబ్బును తిరిగి వారికి అందించడానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్ రావుకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కోర్టు డ్యూటీ పోలీస్ సిబ్బందితో పాటు ఆయా పోలీసు ఉన్నతాధికారులను ఆయన అభినందించారు.

# విద్యార్థుల్లో పౌష్టికాహారంతో ఆరోగ్యపుష్టి

## నూతన మెనూను ప్రారంభించిన ఎఎంసి చైర్మన్ హాధి

**సారంగాపూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
మండలంలోని స్వర్ణ ఆశ్రమ పాఠశాలలో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది అధికారులతో కలసి డైట్ చార్జీలు పెంచిన నూతన మెనూను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు 40% శాతం డైట్ చార్జీలు పెంచిందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందించిన ప్రోత్సహకాన్ని అందిపుచ్చుకొని చక్కగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులతోభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు,ఎస్సై శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగీత రాణి,హెచ్డబ్ల్యూఓ రాథోడ్ మంగిలాల్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.







# పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే మార్గం

- డైట్ చార్జీలను పెంచడం అభినందనీయం
- విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి
- విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది.
- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు




కాగజ్‌నగర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)

కాగజ్‌నగర్ మండలంలోని గన్నారంలో గల ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల, బీసీ వెల్ఫేర్ ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలలో శనివారం సహపంక్తి భోజనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీష్ బాబు పాల్గొని మాట్లాడారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం పెంచడం అభినందనీయమని, విద్యార్థులు మంచి ఆహారం తీసుకుని చదువులపై శ్రద్ధ పెట్టాలని తెలి పారు. పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే శరణ్య మని అన్నారు. గురుకుల పాఠశాల అభివృద్ధి మరియు అసంపూర్తి భవనాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుం టామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందంతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సహపంక్తి భోజన కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ రాజబాబు, సిర్పూర్ ఎంఈఓ వేణు గోపాల్, ప్రిన్సిపల్స్ రమ్య, వేణి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్, మాజీ జడ్పీటీసి పంద్రం పుష్పలత, మాజీ సర్పంచ్ ధోతుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మంగిలాల్, సామల తిరుపతి, శేఖర్, శ్యామల, జ్యోతి, బాబురావు, దిలీప్, భుజంగ్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య,

# నాణ్యమైన భోజనం

నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)

విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య, నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం కొత్త మెనూ విధా నాన్ని తీసుకొచ్చిందని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శనివారం నిర్మల్ పట్టణం లోని రామ్ నగర్ ఆశ్రమ బాలిక పాఠశాలలో ప్రభు త్వం ద్వారా అమలు చేస్తున్న కొత్త మెనూ పథకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థు లకు అన్ని రంగాల్లో తరిఫీదునిచ్చి విషయ పరిజ్ఞానాల ని అందించేందుకు కామన్ డైట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థుల తో కలిసి అదనపు కలెక్టర్ అధికారులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అంబాజీ, కౌన్సిలర్ రఘువీర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన భోజనం అందించేందుకే కామన్ డైట్



కామన్ డైట్‌ను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

జన్నారం, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన న్యూ కామన్ డైట్ కార్యక్రమాన్ని జన్నారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో శనివారం మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ సభావత్ మోతిలాల్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 సంవత్సరాల నుంచి విద్యార్థులకు డైట్ మె నూ చార్జీలు పెంచలేదన్నారు . హాస్టల్లో చదువుతున్న విద్యార్థు లు మంచి భోజనం అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. చికెన్ గుడ్లు నాణ్యమైన పౌష్టికా హారాన్ని అందిస్తామన్నారు. అలాగే ప్రభుత్వం విద్యార్థుల కోసం కాస్మోటిక్ చార్జీలను కూడా పెంచిందన్నారు. హాస్టల్లో ఏర్పాటుచేసిన న్యూ డైట్ మెనూ వాల్ పోస్టర్ను ఆవిష్కరిం చారు. అనంతరం వంటశాలను తనిఖీ చేశారు. చూసి శు భ్రతను పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంతి భోజనం చేశారు. అలాగే మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో రాష్ట్ర జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి, మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుల పాఠశాలలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, తపా లపురం గ్రామంలో ఉన్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ రావు న్యూ డైట్ కార్యక్రమాలను వేరువేరుగా ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. హాస్టల్ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి వినోద్ కుమార్,మండల ఎంఈఓ విజయ్ కుమార్ ఎంపీడీవో శశితల, బిసి హాస్టల్ వార్డెన్ రమేష్, తపా లాపూర్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ గోపాల్, ఫోన్నాల్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో, రాహుల్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




కవ్వాల్ అటవీ క్షేత్రంలో

# పర్యటించిన మేజిస్ట్రేట్

జన్నారం, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)

కవ్వాల్ అభయారణ్యంలో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మేజిస్ట్రేట్ వెంకటేశ్వరరావు పర్యటించారు. శని వారం ఆయన కవ్వాల్ అభయారణ్యంలోని వివిధ పర్యా టక ప్రాంతాలను సందర్శించారు. ఆయనకు స్థానిక అటవీశాఖ అధికారులు అభయారణ్యంతో పాటు వన్య ప్రాణుల రక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరిం చారు. ఫారెస్ట్ చాలా బాగుందని మేజిస్ట్రేట్ అన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు ఉన్నారు.

# ఘనంగా దత్త జయంతి

ముధోల్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)

ముధోల్ మండలంలోని అష్టాగ్రామంలో శనివారం రోజు శ్రీ దత్తాత్రేయస్వామి జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఉదయం దత్తాత్రేయ ఫోటోలను పల్లకిలో ప్రధాన వీధుల వెంబడి ఊరేగింపు జరిపారు. సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ విశ్వ గురువు దత్తాత్రేయుడు అని పేర్కొన్నారు. మహావిష్ణువు ప్రతి రూపంగా శ్రీపావలంభుడిని కొలుస్తారన్నారు. స్వామి హస్తాల్లోని శంఖు చక్రం విష్ణుమూర్తికి ఢమ రుకం, త్రిశూలం శివుడికి, జపమాల బ్రహ్మదేవుడికి చిహ్నాలుగా పేర్కొంటారని తెలిపారు. దత్తత్రేయుడి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, పాడిపంటలతో విలసిల్లాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్ర మం కొనసాగింది ఈ కార్యక్రమంలో బ్రహ్మం , ప్రసాద్, రవి, స్థానిక నాయకులు భక్తులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభం

విద్యార్థులతో కలసి భోజనం చేసిన ఆదిలాబాద్ అదనపు ఎస్పీ



ఆదిలాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)

వసతి గృహంలోని విద్యార్థులకు నాణ్యమైన భోజ నం, పౌష్టికాహారం అందించేందుకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని ఏఎస్పీ సురేందర్ రావు అన్నా రు. శనివారం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్య క్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. జిల్లాలోని వసతి గృహాల్లో ఈ కార్యక్రమానికి అధికారులు పాల్గొని విద్యార్థులతో కలిసి భోజనం చేసి ప్రారం భించారు. కాగా కోలాం ఆశ్రమ పాఠశాలలో కార్య క్రమ లాంచింగ్‌లో ఏఎస్పీ సురేందర్ రావ్ పాల్గొ న్నారు. ముందుగా ప్రభుత్వం నుంచి వచ్చిన స్టాండర్డ్ ఆపరే టింగ్ ప్రాసెస్ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ఆహ్వానిం చి మెనూ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ సురేందర్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల డైట్ వల్ల కలిగిన అనర్థాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. సరైన ఆహారం అందడం లేదని తెలుసుకున్న ప్రభుత్వం కొత్త డైట్ ను అమలు చేసిందన్నారు. గతంలో ఇచ్చే డైట్ విద్యార్థులకు సరిపోవడం లేదని, వారి ఎదుగుదలకు కూడా సహకరించడం లేదని తెలుసుకుందన్నారు. అందుకే గతంలో ఉన్న డైట్ కంటే 40 శాతం పెంచి ఇస్తుందన్నారు. అదే విధంగా ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. దీనికి గాను ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందన్నారు. వసతి గృహంలోని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుంటు చదువులతో పాటు ఇతర అంశాల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం నారాయణ రావు, ఉపా ధ్యాయులు సురేందర్, ప్రభాకర్, హరిదాస్, భూజంగ్ రావు, విలాస్, రమేష్, వార్డెన్ ప్రభాకర్ ఉన్నారు.



# రేషన్ బియ్యం స్వాధీనం

నస్పూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ లచ్చన్న తన సిబ్బందితో కలిసి సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్నర్ వద్ద ఆటోలో అక్రమంగా తరలి స్తున్న వ్యక్తి ని అదుపులోకి తీసుకుని 6 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ కోసం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎన్.సుగుణాకర్ కి అప్పగించారు. పట్టుకున్న పిడిఎస్ బియ్యం విలువ సుమారు 18వేలు ఉంటుందని తెలిపారు.








# విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే...

**ఆసిఫాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల-కళాశాలలో ఏర్పాటుచేసిన కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఇందులో భాగంగా విద్యార్థులకు 8 సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని తెలిపారు. ప్రభుత్వం గురుకులాలు, వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్, ఆశ్రమ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన మెనూ ప్రకటించిందని, ప్రతిరోజు వివిధ రకాలైన మెనూను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 110 విద్యాసంస్థలలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కామన్ డైట్ చార్జీలు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు 950 రూపాయల నుండి 1 వేయి 330 రూపాయల వరకు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు 1 వేయి 110 రూపాయల నుండి 1 వేయి 740 రూపాయల వరకు, ఇంటర్ విద్యార్థులకు 1 వేయి 500 రూపాయల నుండి 2 వేల 100 రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం భారీగా పెంచడంతో పాటు విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధనతో పాటు ఆరోగ్యం పై దృష్టి సారించిందని, విద్యాలయాలలో వంటగది, భోజనశాల, సౌచాలయాలు, మూత్రశాలల శుభ్రతపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వీటి నిర్వహణ కొరకు రాబోవు 3 నెలల పాటు వంట సిబ్బందికి, వార్డెన్ లకు, ఇతర సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఇటీవల ప్రపంచ ఛాంపియన్షిప్ సాధించిన మన తెలుగు యువకుడు గూకేష్, ఈ గురుకులాలలో చదివి ఐ. ఎ. ఎస్. సాధించి మహారాష్ట్రలో సబ్ కలెక్టర్ గా పని చేస్తున్న దుర్గం రేవయ్యను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని ఉన్నత స్థాయిలకు ఎదిగి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు విద్యార్థుల బోధనపై దృష్టి సారించాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై పాఠశాలలలో ఉండే విధంగా దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు, పోషకులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల ఉపసంచాలకులు సజీవన్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు సర్వం సిద్ధం

### అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**కాగజ్‌నగర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలోని సెయింట్ క్లారెంట్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రం ప్రాంగణం, ముఖ్య పర్యవేక్షకులు గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షించాలని, అవసరమైన ఫర్నిచర్, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 15, 16 తేదీలలో ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం 2 పేపర్లు ఉంటాయని, పరీక్ష కేంద్రంలో అనుమతిలేని సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూలు గేటు బయట తీసుకొని పరీక్షా సమయం పూర్తయ్యే వరకు భద్రపరచాలని, అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఉదయం పరీక్షకు 9:30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు గేట్లు మూసి వేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించవద్దని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని తెలిపారు. అనంతరం కాగజ్ నగర్ పట్టణంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేసే సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మంచిర్యాల పట్టణ ప్రజల

# సౌకర్యార్థం వైకుంఠధామం ఏర్పాటు





### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...

**మంచిర్యాల, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల పట్టణ ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ పరిధిలో వైకుంఠధామం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెన్షన్ హాల్ లో వైకుంఠధామం ఏర్పాటుపై నిర్వహించిన కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల పట్టణ ప్రజల సౌకర్యం కోసం మున్సిపల్ పరిధిలోని గోదావరి నది తీరంలో వైకుంఠధామం ఏర్పాటు కొరకు 4 ఎకరాల భూమిని గుర్తించి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వైకుంఠధామం నిర్మాణం కొరకు 4 కోట్ల 42 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, తదుపరి అవసరం మేరకు నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం అధునాతన ఏర్పాట్లతో వైకుంఠధామం నిర్మించడం జరుగుతుందని, నీటి సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతుందని తెలిపారు. వైకుంఠధామం నమూనాను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకుల అందజేత




**బెల్లంపల్లి, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

ఓరియంట్ సిమెంట్ కంపెనీ లిమిటెడ్ దేవాపూర్ సేవా దృక్పథంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఈ సంవత్సరమునకు 2024.25 గాను బెల్లంపల్లి పట్టణంలోని అమ్మ అనాథ శరణాలయం నకు సంవత్సరమునకు సరిపడా నిత్యావసర సరుకులు అన్నీ కూడా సుమారు రెండు లక్షల రూపాయల విలువగలిగినవి శనివారం పిల్లల సమక్షంలో నిర్వాహకులకు ఇవ్వడం జరిగింది . కంపెనీ ప్రతినిధులు ఈన్నిత్యవసర సరుకులను అమ్మా అనాధ శరణాలయం ప్రధాన కార్యదర్శి వ్యవస్థాపకులు అయినా దుర్గం భాగ్యలక్ష్మికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల గిరిధర్, యూనిట్ హెడ్ మరియు ఆనంద్ కులకర్ణి సీనియర్ హెచ్ఆర్ సీనియర్ జీఎం హెచ్ఆర్ ఏజీయం ఉమా శంకర్ రావు, తిరుపతి, సంతోష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మ అనాధ శరణాలయం వ్యవస్థాపకులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మా అనాధ శరణాలయానికి ఆకలి తీర్చడానికి సేవా దృక్పథంతో నిత్యవసర సరుకులు అందించిన కంపెనీ అధికారులకు అనధికారులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మా అధ్యక్షులు శర్మకు బాధ్యులు మోహన్‌కి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



**బెల్లంపల్లి, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీదే గెలుపని బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన బెల్లంపల్లి నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ సంవత్సర పాలనపై ప్రజల్లో అసంతృప్తిఉందని ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మిన ప్రజలు పట్టం కడితే ప్రజల్ని నమ్మించి నట్టేట ముంచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక రాజకీయ పార్టీ అయినా బిజెపిని ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజల కోసం రైతుల కోసం నిరుద్యోగుల కోసం విద్యార్థుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి బిజెపి పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని అన్నారు. బిజెపి సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని బూత్ కమిటీలు త్వరగతిన పూర్తి చేసి మండల కమిటీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి బద్దం లింగారెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్ సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ ఎనగందుల కృష్ణమూర్తి,జిల్లా కో కన్వీనర్ చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లం తిరుపతి జిల్లా కార్యదర్శి గోవర్ధన్ మండలాల అధ్యక్షులు కళ్యాణి,భరత్ కుమార్,రామన్న యాదవ్, శైలేందర్ సింగ్ కేశవరెడ్డి, శేషగిరి, మహీధర్ గౌడ్,మద్దెర్ల శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కమల,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్ పాల్గొన్నారు.



## బైక్‌లో మంటలు..
# తప్పిన ప్రమాదం

ఆదిలాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)
షార్ట్ సర్క్యూట్ కారణంగా రన్నింగ్ బైక్ లో మంటలు చేలరేగి దహనం ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా.. పట్టణంలోని రవీందర్ నగర్ కాలనీకి చెందిన విజయ్ తనకు చెందిన ఏపీ01ఏఈ2078 నంబర్ గల ప్యాషన్ ప్రో ద్విచక్ర వాహనం శనివారం సర్వీసింగ్ చేసుకొని తిరిగి ఇంటి వస్తు న్నాడు. ఈ క్రమంలో ఎన్టీఆర్ చౌరస్తాలో వాహనం నుంచి మం టలు చెలరెగడం గమనించి వాహనాన్ని పక్కకు ఆపేశాడు. అగ్ని మాక శాఖ కార్యాలయం ఎదుట బైక్ దగ్ధం అవుతుండడంతో వెంటనే వారు స్పందించి మంటలను ఆర్పేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరు ఊపిరి పిల్చుకున్నారు. అసలేం జరుగుతుందని బాధితుడు తెలుసుకునే లోపలే వాహనానికి మంటలు అంటుకున్నయి.

## నిత్యవసర సరుకుల అందజేత



దండేపల్లి, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)
దండేపల్లి మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహిళ అయి నా వేమునురి కమలకు శనివారం దండేపల్లి అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను 25 కేజీల రైస్ బ్యాగును అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పెళ్లిరోజు పుట్టినరోజు పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ పంపించి విరా ళాలతో మేము నిరుపేదలను గుర్తించి వారికే విధమైన సహా యం కావాలో తెలుసుకుని అందజేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు వెంకటేష్.. అధ్యక్ష కార్యదర్శులు భాను ప్రసాద్.. కుమారస్వామి యాదవ్.. ముఖ్య సలహాదారులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం



ఆదిలాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)
సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి నాడు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ కుమార్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న దీక్ష శిబిరాన్ని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామీ, నేతలతో కలిసి సంఘీభావం తెలిపారు. ఉపాధ్యాయులను సమగ్ర శిక్ష ఉద్యోగుల స్థానంలో డిప్యూటేషన్ పై వెళ్లొద్దని సూచించామన్నారు. అలాగే దీక్ష శిబిరాన్ని ఎంఈఓ లు ఉదయ్ రావు, బిక్కులాల్, సునీల్, టియుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, జలంధర్ రెడ్డి, డిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, వృకోదర్, ఆయా సంఘాల ముఖ్య నేతలు కార్యకర్తలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# చదువుతో భవిష్యతులో ఏదైనా సాధించవచ్చు



- విద్యార్థులకు భోజనం రుచికరమైన అందించాలి
- అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు

ఆసిఫాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గౌరవ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నూతన మెను పట్టిక విధానంలో విద్యార్థుల కు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశ్యం తో రెసిడెన్సియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఆశ్రమ పాఠశా లలు మోడల్ స్కూల్స్ లలో కామన్ మె నూ కార్యక్రమం అమలులో భాగంగా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు తెలం గాణ ట్రైబల్ ఉమెన్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఆసిఫాబాద్‌లో విద్యార్థుల తో మాట్లాడి అనంతరం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా అడి షనల్ ఎస్పి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ మరియు మంచి నడవడికతో టీచర్ లు చెప్పే పాఠలు, మంచి విషయాలు శ్రద్ధ గా విని మం చిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. జీవితంలో మంచిగా చదవడం వల్ల ఏదైనా సాధిం చవచ్చు అని ఉన్నత శిఖరాలు అధిరో హించవచ్చు అన్నారు. చెడు అలవా ట్లకు దూరంగా ఉండాలన్నారు. సిబ్బందితో మాట్లాడుతూ పాఠశాల రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరి శుభ్రత విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే నీటి ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శు భ్రం చేయాలని సూచించారు.

# గంజాయి పట్టివేత

## పోలీసుల అదుపులో ఇద్దరు

బెల్లంపల్లి,
డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో అక్రమంగా 80 గ్రాముల గంజాయితో ఇద్దరు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. బెల్లంపల్లి రూరల్ సిఐ అబ్జలుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ముందు అక్ర మంగా గంజాయిని తరలిస్తున్న పెద్దపెల్లి జిల్లా అంబేద్కర్ నగర్ కు చెందిన ఎండి జావీద్, ఎండి సల్మాన్ అనే ఇద్దరు వ్యక్తుల వద్ద 80 గ్రాముల గంజాయిని పట్టుకున్నా రు. గం జాయి తరలింపు సమాచారం మేరకు రైల్వే స్టేషన్ వద్ద నిందితులను పట్టుకున్నారు. పంచనామా చేసి బెల్లం పల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్‌కు గంజాయితో సహా నిందితులను తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకున్న వారిలో టూ టౌన్ ఎస్ఐ మహేందర్ ఉన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి





కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా...

కాగజ్‌నగర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసు కొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు.శనివారం జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలోని ఏకలవ్య టి.జి.ఈ.ఎం.ఆర్.ఎస్. పాఠశాలలో డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరై పాఠశాలలోని తరగతి గదులు,వంటశాల, నిద్రించే గదులను పరిశీలించి మధ్యా హ్న భోజన సమయంలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మా ట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య,పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు 8 సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన మెనూ ప్రకటించిందని,ప్రతిరోజు వివిధ రకాలైన మెనూను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరు గుతుందన్నారు. కామన్ డైట్ చార్జీలు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు 950 రూపాయల నుండి 1 వేయి 330 రూపాయల వరకు,8వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు 1వేయి 110 రూపా యల నుండి 1 వేయి 740 రూపాయల వరకు,ఇంటర్ విద్యార్థుల కు 1 వేయి 500 రూపాయల నుండి 2 వేల 100 రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం భారీగా పెంచడంతో పాటు విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# ఆదిలాబాద్ కవికి సిద్ధిపేటలో పురస్కారం

ఆదిలాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవికి పురస్కారం లభించింది. శనివారం సిద్దిపేటలోని ప్రెస్‌క్లబ్‌లో వెన్నెల సాహితి సంగమం కార్యక్రమం నిర్వహించారు. దీనికి కవి డాక్టర్ ఉదారి నారా యణను ఆహ్వానించి 2023 సంవత్సర పురస్కారం ప్రధానం చేశారు. అవార్డు కింద రూ. ఐదువేల నగదు, ప్రశంస పత్రం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారుప్రధానము చేశారు. ఈ సాహితీ సంగమం సంఘం అధ్యక్షులు వంగర నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్యపల్లి యాద గిరి, ప్రముఖ కవి కొండి మల్ల మల్లారెడ్డి, జీడి పల్లి రామచంద్ర రావ్, మహ్మద్ పాషా, ఆదిలాబాద్ కవులు బొల్లారం బాబన్న, అంపెల్లి లక్ష్మి నారాయణ, రవికాంత్ జాదవ్‌లు పాల్గొన్నారు.



## తెలంగాణ మీ-సేవ ఫెడరేషన్
# జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



కాగజ్‌నగర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)
తెలంగాణ మీసేవ ఫెడరేషన్ కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ అధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గడ్డల సురేష్, ఉపాధ్యక్షు లుగా ఎ. లక్ష్మీనారాయణ, టి. కిరణ్, కార్యదర్శి గా పి. నరేష్, కోశాధికారిగా యాంసాని సంతోష్, సంయుక్త కోశాధికారిగా మతీన్, కార్యనిర్వాహక సభ్యు నిగా బి.రాకేష్, హన్మంతు, మొయినుద్దీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ మాట్లాడుతూ కలిసి కట్టుగా ఉండి సమస్యలను పరిష్కరించు కోవాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని మీసేవ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# లోక్‌అదాలత్‌లో 5,500 కేసుల పరిష్కారం

**మంచిర్యాల, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. శనివారం జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ నిర్వహించడం జరిగిందని, ఏడు బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. 22 సైబర్ క్రైమ్ కేసులు పరిష్కారం కాగా, 51 బ్యాంకు కేసుల్లో రూ.33 లక్షలు రివకరీ అయ్యాయన్నారు. 5,500 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. మంచిర్యాల సెకండ్ డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అధారిటి జడ్జి అర్పిత మారంరెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్ రెడ్డి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సంపత్, ఫస్ట్ అడిషనల్ జ్యుడిషియన్ మెజిస్ట్రేట్ ఉపనిషద్వానా, సెకండ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ నిరోష



తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా చెన్నూరులో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 470 కేసులు పరిష్కారమ య్యాయని చెన్నూరు మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి పర్వతపు రవి తెలిపారు. కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో బ్యాంకు, సివిల్, క్రిమినల్ కేసులు రాజీపడడం జరిగిందన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌లో 227 కేసులు నమోదు కాగా జరిమానా విధించడం ద్వారా రూ. 4.54 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. లక్షెట్టిపేటరూరల్‌లో నిర్వహించిన లోక్ అదాలత్‌లో కేసులు శాశ్వత పరిష్కారం అవుతాయని జూనియర్ సివిల్‌జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు.

జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోకుండా కేసులు రాజీ పడితే రెండు వైపుల మేలు జరుగుతుందన్నారు. సీఐ నరేందర్, ఎస్‌ఐలు సతీష్, రాజవర్ధన్, ఉదయ్‌కిరణ్, సురేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ఏజీపీ సత్యం, పాల్గొన్నారు. బెల్లంపల్లి మండలంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో రాజీ మార్గమే రాజమార్గమని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ముఖేష్ అన్నారు. సివిల్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిప్ప మనోహర్, సీఐలు అఫ్జలుద్దీన్, దేవయ్య, కుమారస్వామి, ఎస్‌ఐలు మహేందర్, రమేష్,ప్రసాద్,న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి ప్లే స్కూల్‌లో..
## వెజిటేబుల్ డే సెలబ్రేషన్స్



**నస్పూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణవేణి ప్లే స్కూల్‌లో గ్రీన్ డే అండ్ వెజిటేబుల్ డే సెలబ్రేషన్ ప్రీ ప్రైమరీ ప్రైమరీ విద్యార్థులచే నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న మాట్లాడుతూ, శ్రేయస్సును సూచించేది కలర్ గ్రీన్ మా చిన్నారి విద్యార్థులు గొప్ప ఉత్సాహంతో, ఆనందంతో, ఆకుపచ్చ రంగు దుస్తులతో ఆహ్లాదమైన వాతావరణంలో ఆశ్చర్యపరిచే ఆకుపచ్చ దుస్తులలో ఉత్సహంగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతలో భాగంగా చెట్లను మనం కాపాడితే, చెట్లు మనకు రక్షణ ఇస్తాయని తెలిపారు. అలాగే వివిధ రకాల కూరగాయలు వాటి ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు. మనం ఆరోగ్యంగా ఉండడానికి వివిధ రకాల కూరగాయలు వివిధ రకాల ప్రోటీన్స్ మనకు అందిస్తాయని, వీటి వల్ల మనకు జ్ఞాపకశక్తి పెరగడం, ఎముకలు గట్టిపడటం, పెద్దవాళ్లకు బీపీ, షుగర్ తగ్గించడానికి విటమిన్ ఏ, విటమిన్ కె, విటమిన్ బి6 విటమిన్లు, ఆహార ఖనిజాలు, కార్బోహైడ్రేట్ల వంటి విటమిన్లు వివిధ నిష్పత్తుల్లో ఉంటాయని, అనేక కూరగాయల్లో ఫైబర్ కూడా ఉంటుందని, జీర్ణశయంతర పనితీరుకు ముఖ్యమైన పోషకాహారాలు పుష్కలంగా దొరుకుతాయని తెలిపారు. గ్రీన్ డే అండ్ వెజిటేబుల్ డే సెలబ్రేషన్ యాక్టివిటీ ప్రోగ్రామ్స్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ అధికారిని
## విధుల్లోకి తీసుకోవాలి



**చెన్నూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం సస్పెండ్ చేసిన జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిశాఖ మడావి గంగాధర్‌ను విధుల్లోకి తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు జేక శేఖర్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైకోర్టు ఉత్తరువుల పరిగణలోకి తీసుకొని సస్పెండ్‌ని ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. కోటపల్లి మండలం కావిరి కొత్తపల్లి గ్రామంలో ఆదివాసులు పోడువ్యవసాయం చేసుకుంటున్న భూములను ప్రభుత్వం సింగరేణి కి అప్పగించే కుట్ర జరుగుతుందని, దానిని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. కాసిపేట మండంలోని తిరుమలాపూర్ గ్రామంలో ఆదివాసులు సాగుచేసుకుంటున్న భూములలో మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు ప్లెక్సీ లు, బోర్డు లు పాతి ఆ భూములను స్వాధీనం చేసుకోవడం హెయమైనా చర్య అని అన్నారు. కాబట్టి అట్టి భూములలో పనులను వెంటనే ఆపాలని, లేని పక్షంలో ఉద్యమం చేపడుతమన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల పైన ఉన్నత వర్గాల వారు చేసే భౌతిక దాడులను అరికట్టాలని, అలాంటి వారిపై తక్షణమే ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలనీ కోరారు. అట్రాసిటీ కేసులల్లో భాదితులకు పరిహారం సకాలంలో ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి కోరారు. జిల్లా కేంద్రంలో ఆదివాసులకంటూ ఒక భవనం నిర్మించాలని, అలాగే జిల్లా కేంద్రం లోని ప్రధాన కూడలి వద్ద కొమురం భీమ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షుడు బండి రమేష్, జిల్లా కోశాధికారి పెద్దల వెంకటేష్, చెడంక మంతయ్య, దుగ్నే జైలు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి

**ముథోల్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చింతకుంట తాండ గ్రామంలో రవీందర్ రాథోడ్ కు చెందిన గొర్రెలను కుక్కలు దాడి జరిగింది . అదే గ్రామానికి చెందిన గొర్రెల యజమాని గొర్రెలను మేపుకొని తన షెడ్డులో ఉంచారు. శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని కుక్కల వచ్చి దాడి చేశాయి. దాడిలో 12 గొర్రెలు మృతి చెందాయి. శనివారం పొద్దున రైతు వెళ్లేసరికి గొర్రెలు మృతి చెందాయి. దీంతో రైతు ఆందోళన గురయ్యారు. ఒక్కొక్క గొర్రె పదివేల రూపాయలు ఉంటుందని రైతు పేర్కొన్నారు. గొర్రెల కుటుంబము ఆర్థికంగా నష్టపోయారు. గ్రామపంచాయతీ సిబ్బంది కుక్కల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. అధికారులు స్పందించి గొర్రెల యజమాని ఆదుకోవాలని కోరుతున్నారు.



## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**తాండూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ లో జనవరి 5, 6 ,7 వ తేదీల్లో జరగబోయే అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం(ఎఐడీఆర్ఎం) రెండవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నిర్మాణ బాధ్యులు దాగం మల్లేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దళితుల పట్ల వివక్షత చూపడమే కాకుండా దళితుల అభివృద్ధికి తోడ్పడింది శూన్యమేనని వారన్నారు. దేశంలో దళితుల పై జరుగుతున్న దాడుల నివారణ కొరకు, దళితుల కు సంబంధించి ప్రభుత్వ అన్యాయ విధానాల పై,దళిత హక్కుల కొరకు, దళిత అభివృద్ధి లక్ష్యంగా, దేశవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయుటకై పోరాటాల నిర్వహణ తదితర అంశాల పై చర్చించి తగు నిర్ణయాలను తీసుకొని భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడానికే ఈ మహాసభలు జరుగుతాయని కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న దళితులు ఈ సభలో పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్రీధర్, జిల్లా కార్యదర్శి దేవి పోశన్న,తాండూర్ సిపిఐ మండల కార్యదర్శి సాలిగామ సంతోష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ నాయకులు బొంతల లక్ష్మీనారాయణ, మొగిలి లక్ష్మణ్, లింగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దత్త జయంతి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో శనివారం దత్తజయంతి వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. బీజేపీ సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అలయంలో అన్నదానం నిర్వహించారు. జైనూర్ మండలంలోని సంబాజీగూడలో దత్తజయంతిని శనివారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దత్తాత్రి మందిరంలో పెద్దఎత్తున భక్తులు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి నారాయణ మహరాజ్ ప్రసంగించారు. దైవ చింతనతోనే మనశ్శాంతి కలుగుతుందన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం



**లక్షెట్టిపేట, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 63వ నెంబర్ జాతీయ రహదారిపై ఇటిక్యాల గ్రామ బస్ స్టేజి వద్ద శనివారం ఉదయం ఆర్టీసి బస్సు ఢీకొన్న ఘటనలో చుంచు లింగన్న (60) అనే వృద్ధుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మృతుడిని ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం

**బెజ్జూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

షార్ట్ సర్క్యూట్ తో బెజ్జూర్ మండలం అందుగుల గూడ గ్రామానికి చెందిన కోరితె ప్రవీణ్ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఎవరు లేని సమయంలో శని వారం ఇంట్లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడడంతో ఇల్లు దగ్ధమైన నట్లు బాధితుడు తెలిపారు. ఇంట్లోనే 10 క్విం టాళ్ల పత్తి, బీరువాలు, సర్టిఫికెట్లు బూడిద అయినట్లు తెలిపారు. ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు కోరారు.





## బీజేపీలో చేరిన యువకులు

**బెజ్జూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ గ్రామపంచాయతీకి చెందిన పొన్న ప్రవీణ్ ,పొన్న రవికుమార్, పోన్న కార్తిక్, రాకేష్, సాయి, కొట్రంగి రవితేజ, శ్రీనులు శనివారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్యామల తిరుపతి తదితరులున్నారు.

## 16 ఆదిలాబాద్‌లో ప్రజావాణి రద్దు

- అర్జీదారులు ఎవరూ ప్రజావాణికి రావొద్దని సూచన
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి వచ్చే సోమవారం 16 వ తేదీన రద్దు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. రేపు, ఎల్లుండి 15, 16 తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు ఉన్నందున ప్రజావాణి నీ తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందనీ, జిల్లాలోని దరఖాస్తుదారులు దీనిని గమనించి కలెక్టరేట్ కు రాకూడదని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రూప్ 2 పరీక్షలు వ్రాసే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, తదితర వస్తువులు తమ వెంట తీసుకురావద్దని, పరీక్షా కేంద్రాలలో ఎలాంటి భద్రపరిచే కౌంటర్లు లేవని , పరీక్షా కేంద్రాలకు వచ్చి ఇబ్బంది పడకుండా, పరీక్షలు ప్రశాంతంగా రాయాలపి కోరారు.

## ప్రహరీ నిర్మాణానికి చేయూత



**ముథోల్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్ లోని అంబేద్కర్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణానికి రమాబాయి మహిళా సంఘం సభ్యులు చేయూతను అందించారు. శని వారం రోజు తమ వంతు సామాజిక బాధ్యతగా రూ.24320లు సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు తమ వంతు బాధ్యతగా ప్రహరీ నిర్మాణానికి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చంద్రకాంత్ ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ కోశాధికారి సుదర్శన్ సలహాదారులు ప్రకాష్ వాగ్మారె, బౌద్ధ ఉపాసకులు రామారావు వాగ్మరె, నారాయణ వాగ్మారె, రమేష్ బాబు వాగ్మారె, గంగాధర్ గడ్పలే, మహాదు, భోజరామ్, రమాబాయి మహిళా సంఘం సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అల్లర్లు తప్ప అభివృద్ధి కనిపించడంలేదు

### మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



**మంచిర్యాల, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల నియోజకవర్గం అభివృద్ధి అగుపించడం లేదని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. శనివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.164 కోట్లతో నిర్మించ తలపెట్టిన గోదావరిపై అంతర్గాం వంతెన ఊసే లేదని, నిర్మించిన ఇంటి గ్రేటెడ్ మార్కెట్, ఐబీ గెస్ట్‌హౌజ్‌ను లేకుండా చేశాడన్నారు. పడ్తన్‌పల్లి లిఫ్ట్ చేపడితే దాదాపు 10 వేల ఎకరాలకు సాగు నీరు అందేదని, దానికి అతీగతి లేదన్నారు. మూడు మున్సిపాలిటీలకు ఒక్కో మున్సిపాలిటీకి రూ. 25 కోట్ల చొప్పున, ప్రతీ గ్రామ పంచాయతీకి రూ.10 లక్షల చొప్పున నియోజకవర్గానికి మంజూరైన రూ.6.60 కోట్లు నిధులు వెనక్కిపోవడానికి ఎమ్మెల్యే కారణమన్నారు. చిన్నా చితకా పనులను చేపడుతూ పెద్ద మొత్తంలో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే చెప్పుకుంటు న్నాడన్నారు. మంచిర్యాల ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా కొట్లాటలు జరుగు తున్నాయని, తప్పు చేయని వారిని చేసినట్లు చిత్రీకరిస్తున్నారన్నారు. భూదాన్ భూములను తాము కాపాడితే ప్రైవేటు వ్యక్తులకు రోడ్డు కోసం రోడ్లు వేసి లైట్లు పెట్టించాడని పేర్కొన్నారు. ప్రజల ఇండ్ల ముందు రోడ్లు వేయని ఎమ్మెల్యే ప్రైవేటు వ్యక్తుల కోసం రోడ్లు వేసే ప్రతిపాదన ఎలా చేస్తారని ప్రశ్నించారు. వ్యాపారులను ఇబ్బందులు పెట్టాలని మార్కెట్‌లో రోడ్డు విస్తరణ చేపడుతున్నారని, వ్యాపారులు ఎమ్మెల్యేకు ఓట్లు వేయలేదని వారిపై కక్ష సాధింపు చర్యలు చేపడుతూ ఇబ్బం దులకు గురి చేస్తున్నాడన్నారు.. ప్రతీ నెల పింఛన్‌లు ఇవ్వ డం లేదని, దీంతో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడు తున్నారన్నారు. కల్యాణలక్ష్మి పథకం కింద లక్ష రూపాయ లతోపాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. తనపై అనవసరంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, సుపారీ ప్రయత్నం మేము చేయలేదని, గం జాయి, డ్రగ్స్‌తో యువతను తప్పుదారి పట్టించే ఆలోచనలు చేయలేదని పేర్కొన్నారు. తాను డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ. 12.56 కోట్లు నియోజకవర్గానికి కేటాయిస్తే దానిని కాంగ్రెస్ ప్రభుత్వం 23-02-2024న రద్దు చేసిందని, ఎందుకు రద్దు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కోటాలోని సీడీపీ నిధులను 2023-24 సంవత్సరం కింద రూ.268.50 లక్షలను అప్రూవ్ చేయించానని, అయినా ఆ పనులు ఎందుకు మొదలు పెట్టలేదో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. నేను ఎమ్మెల్యేగా, ప్రేంసాగర్‌రావు ఎమ్మెల్సీగా ఉన్న ప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన విషయాలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని, లేదంటే ప్రేంసాగర్‌రావు చెప్పిన విషయాన్ని అబద్ధాలేనని ప్రజాక్షేత్రంలో ఒప్పుకోవా లన్నారు. పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, మున్సిపల్ ఫ్లోర్‌లీ డర్ అంకం నరేష్, నాయకులు తోట తిరుపతి, శ్రీనివాస్, తిరుపతి, మహ్మద్ తాజుద్దీన్, రవీందర్, శంకర్,పాల్గొన్నారు.

# చిన్న వయసులో పెళ్లి చేస్తే జైలు శిక్షే







**బోథ్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
చిన్న వయసులో పెళ్లి చేస్తే జైలు శిక్ష తప్పదని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్‌లో బోథ్ నియోజకవర్గ లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి సీతక్క చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం బాల్య వివాహాలను తగ్గించాలన్న ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం అందిస్తుందన్నారు. చిన్న వయసులో పెళ్లి చేసినట్లయితే మానసికంగా, శారీరకంగా ఎదగకుండా, సంసారంలో చిక్కులను, అనారోగ్యాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 18 సంవత్సరాలలోపు పిల్లలకు పెళ్లి చేస్తే జైలు శిక్ష తప్పదని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు సైతం ఇందుకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. స్థానిక శాసనసభ్యుడు అనిల్ జాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నుండి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. పేదలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఆర్డీఓ వినోద్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.



## ఆత్రం సక్కుకు సన్మానం



**జైనూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును శనివారం జైనూర్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కాంగ్రెస్ పార్టీ లో చేరిన తర్వాత జైనూర్ మండలానికి మొదటి సారి విచ్చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కు జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాత్, మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, మాజీ కో అప్షన్ ఫేరోజ్ ఖాన్, నాయకులు అహేమద్ ఖాన్, సయ్యద్ వషిం, సుద్దాల ఆనంద్, లింగులు మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారుత

# పంజా విసిరిన చిరుత

- డెడ్రా గ్రామంలో మహిళపై చిరుత దాడి
- భయాందోళనలో ప్రజలు
- ఘటనపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి
- బాధిత మహిళకు సహాయానికి ఆదేశం
- మహిళపై చిరుత పులి దాడిపై స్పందించిన రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ
- పీసీసీఎఫ్ అధికారి డోబ్రియాల్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి కొండా సురేఖ
- చిరుత దాడి నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలి
- చిరుత కదలికలపై నిఘా పెట్టాలని ఆదేశం..





**నేరడిగొండ, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)** బజార్‌హత్నూర్ మండలం డెడ్రా గ్రామంలో మహిళపై చిరుత దాడిచేయడంలో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పులి సంచారం పులి దాడిలో ఓ మహిళ మృతి చెందడం, పలువురు గాయపడడం బోథ్ నియోజకవర్గంలో చిరుత ఆవులపై దాడి చేయండం ఈ ఘటనలు మరవక ముందే.. శనివారం ఉదయం చిరుత ఓ మహిళపైన దాడి చేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బజార్ హత్నూర్ మండలంలోని డెడ్రా గ్రామానికి చెందిన మహిళ బహిరభూమికి వెళ్లిన సమయంలో చిరుతపులి దాడి చేసింది. చిరుత దాడిలో మహిళకు గాయాలవ్వడంతో అమేను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. మహిళపై చిరుత దాడి చేయడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లాలంటే భయపడుతున్నారు.

## చిరుత పులి దాడిపై మంత్రి సీతక్క ఆరా...



ఆదిలాబాద్ జిల్లా బజార్హాత్నూర్ మండలం డెడ్రా గ్రామంలో అర్క భూంబాయి (52) అనే మహిళ పై చిరుత పులి దాడి చేసి గాయపర్చిన ఘటన పట్ల మంత్రి సీతక్క దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. అటవీశాఖ పీసీసీఎఫ్ డోబ్రియాల్ తో ఫోన్ లో మాట్లాడి చిరుత దాడికి సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న ఈ గ్రామంలో ఉద యం వ్యక్తిగత పనుల నిమి త్తం గ్రామం చివరకు వెళ్లిన మహిళపై చిరుత దాడి చేసిన ట్లు అధికారులు మంత్రికి తెలిపారు. ఈ చిరుత మహారాష్ట్ర సరిహద్దు నుండి ఆదిలాబాద్ లోకి ప్రవేశించినట్లు తెలిపారు. పశువుల మంద మేత మేస్తున్న సమయంలో వాటి పై దాడి చేయబోయిన చిరుత, మహిళ కదలికలను గుర్తించి అకస్మాత్తుగా దాడి చేసినట్లు వివరించారు. గాయపడిన మహిళలను వెంటనే ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. పూర్తిగా కోలుకున్నాక డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపిస్తామని డాక్టర్లు తెలిపినట్లు మంత్రికి వివరించారు. ఇప్పటికే వారికి ప్రభు త్వం తరఫున ఆర్థిక సాయం అందించినట్లు స్పష్టం చేశారు. చిరుత దాడి నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని, చిరుత కదలికల పై నిఘా పెట్టాలని మంత్రి ఆదేశించారు.



## మహిళపై చిరుత పులి దాడి..
## స్పందించిన రాష్ట్ర అటవీశాఖ మంత్రి సురేఖ

మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం డెడ్రా గ్రామంలో అర్క భూంబాయి (52) అనే మహిళపై ఉదయం చిరుత పులి దాడి చేసింది. పులి దాడిలో గాయపడిన మహి ళను రిమ్స్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. కాగా ఈ ఘటనపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ స్పందించారు. మహిళపై చిరుత పులి దాడి చేసి గాయపరచిన ఘటన పట్ల మంత్రి సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే మహిళకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం ప్రకటించారు. అనంతరం పీసీసీఎఫ్ డోబ్రియాల్‌తో ఫోన్‌లో మాట్లాడి చిరుత దాడికి సంబంధించిన వివరాలు ఆరా తీశారు. మహిళ తన వ్యక్తిగత పనుల నిమిత్తం గ్రామం చివరకు వెళ్ళగా.. అక్కడ మహిళపై చిరుత దాడి చేసినట్లు పీసీసీఎఫ్ అధికారి మంత్రి సురేఖకు తెలిపారు. పశువుల మంద మేత మేస్తున్న సమయంలో వాటి పై దాడి చేయబోయిన చిరుత మహిళ కదలికలను గుర్తించి అకస్మాత్తుగా దాడి చేసిందని.. దాడికి పాల్పడిన చిరుత మహారాష్ట్ర సరిహద్దు నుండి ఆదిలాబాద్‌లోకి ప్రవేశించినట్లు తెలిపారు. చిరుత దాడి నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, చిరుత కదలికలపై నిఘా పెట్టాలని మంత్రి సురేఖ పీసీసీఎఫ్‌ను ఆదేశించారు.

### ఇందిరమ్మ ఇండ్ల సర్వే

# పగడ్బందీగా చేయాలి

### అడిషనల్ కలెక్టర్ దీపక్ తీవారి...



**కాగజ్‌నగర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ పథకం ఇళ్లు అర్హులైన వారికి అందించాలని, అర్హులైన వారిని పకడ్బందీగా సర్వే చెయ్యాలని అడిషనల్ కలెక్టర్ దీపక్ తీవారి, సబ్ కలెక్టర్ శుద్ధ శుక్లా సంభందిత అధికారులకు సూచించారు. శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని వార్డు నెంబర్ 10 శ్రీరామ్‌నగర్‌లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ పర్యటనలో బాగంగా వార్డు కౌన్సిలర్ వనమాల విజయ రాము నిరుపేద కుటుంబమైన మెట్ పల్లి రోహిణి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం మంజూరు చేయాలని కోరగా అప్పటికప్పుడు మొదటి లిస్ట్ లో అడిషనల్ కలెక్టర్ దీపక్ తీవారి, సబ్ కలెక్టర్ శుద్ధ శుక్లా అధికారులకు మంజూరు చేయాలని ఆదేశించారు. వారితో పాటు కమీషనర్ అంజయ్య , ఎమ్మార్వో కిరణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి



**వాంకిడి, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని బాలుర హాస్టల్‌ను స్థానిక ఎంపీడీఓ, ప్రవీణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వసతిగృహంలోని వంట గదిని, స్టాక్ రూమ్ లోని సరకుల స్టాక్, నాణ్యత, పిల్లల మరుగుదొడ్లను పరిశీలించారు. పిల్లలకు ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం రోజువారీగా భోజనం అందించాలని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను గమనిస్తూ ఉండాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు, ప్రస్తుత ప్రభుత్వం హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులకు 8 సంవత్సరాల తరవాత ఇప్పుడు డైట్ చార్జీలను 40% పెంచిందని ఎదుగుతున్న పిల్లలకు పోషకాలతో కూడిన నాణ్యమైన, రుచికరమైన భోజనము అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యంపైన ప్రత్యేక శ్రద్ధ చూపడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అలంకరణ వస్తువుల చార్జీలను 200% శాతం పెంచిందని ప్రభుత్వం హాస్టల్లలో ఉండి చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. హాస్టల్ వార్డెన్, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



### మంత్రి సీతక్క సమక్షంలో...

**జైనూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)** శనివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో బీటీ రోడ్డు శంకు స్థాపన కోసం విచ్చేసిన మంత్రి సీతక్క సమక్షంలో జైనూర్, సిర్పూర్(యు) మండలలకు చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు మంత్రి సితక్క సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు పార్టీ లో చేరిన వారు బిజెపి మండల అధ్యక్షుడు కోటనక దౌలత్, బి ఆర్ ఎస్ మాజి ఎంపిటిసి సలామ్ లక్ష్మీ బాయి, సిర్పూర్-యు మాజీ సర్పంచ్ ఆత్రం మినా బాయి, సిర్పూర్-యు మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు ఆత్రం జాలిమ్ షా, కమల బాయి, ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టాల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, పార్లమెంట్ ఇంచార్జ్ సుగుణ, అసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆసిఫాబాద్ డిసిసి విశ్వప్రసాద్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాత్, జైనూర్ మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్, ఆడే అమృత్, పేందుర్ ప్రకాష్, కుమ్ర శంకర్ హైదర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)** నూతనంగా ప్రారంభించిన మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి పూజలు నిర్వహించారు. ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడ గ్రామ సమీపంలో వెలసిన మైసమ్మ ఆలయంలో ఆలయ అర్చకుని ఆధ్వర్యంలో హెూమాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు వరుసల రహదారిపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వాహనదారులను, ఊరి ప్రజలను చల్లగా కాపాడాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, బూరుగూడ మాజీ సర్పంచ్, నాయకులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత

**కాసిపేట, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లిలోని రాంజీ గోండ్ అనాథ నిలయానికి ఒరియంట్ సిమెంట్ దేవాపూర్ యూనిట్ హెడ్ బాల గిరిధర్ ఆధ్వర్యంలో ఒక సంవత్సరానికి సరిపడ రెండు లక్షల, అరువై వేల విలువగల నిత్యావసర సరుకులు శని వారం బెల్లంపల్లి ఆర్డిఓ హరికృష్ణ అందజేశారు. ఏజిఎం. హెచ్ ఆర్ ఉమాశంకర్, లైజనింగ్ ఆఫీసర్ తిరుపతి, వెల్ఫేర్ ఆఫీసర్ సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.



# సంతంటే.. సందడే.. సందడి



**వార సంతలకు తగ్గని ఆదరణ.. పల్లె జనానికి కల్పతరువు..**

ఆధునిక పోకడలతో దూసుకువెళుతున్న నేటి కాలంలో సూపర్‌మార్కెట్లకు ఆదరణ పెరుగుతోంది. జనాభా ఎక్కువ మొత్తంలో ఉన్న పట్టణంలో నేడు కార్పొరేట్ స్థాయిలో మార్కెట్లు వెలుస్తున్నాయి. కాగా పల్లెల్లో మాత్రం అలనాటి సంతలకు ఆదరణ ఏమాత్రం తగ్గలేదు. ప్రతి రోజు ఎక్కడో చోట సంత జరుగుతూనే ఉంటుంది. కాలాలు మారినా..తరాలు మారినా..మనిషి హైటెక్ యుగంలో అడుగుపెట్టినా..రోజురోజుకూ సంతకు జనాధారణ పెరుగుతూనే ఉంది. వారితో పాటు సంతలో చోటుచేసుకునే అంశాలు పెరుగుతున్నాయి. ఒకప్పుడు సంతలో కూరగాయలు, పశువులు, దుస్తులు తదితర వస్తువులు మాత్రమే కనిపించేవి. నేడు సంతలో ఆధునిక పోకడలు దర్శనమిస్తున్నాయి.



## చిలుక పలుకులు..



పల్లె జనానికి చిలక జోస్యం అంటే మహామక్కువ. ఇది గమనించిన జోస్యకారులు సంతలు ఎక్కడుంటే అక్కడ వాలిపోతున్నారు. అందరూ ఒకేచోట గుంపుగా కూర్చోకుండా అక్కడక్కడా సంతలో చేరిపోతారు. చిన్న గొడుగు కింద పంజరంలో చిలుకను ఉంచి జనాల కోసం వేచి చూస్తారు. పట్టణాల్లో పేరుమోసిన జాతక చక్రాలు చెప్పేవారుండగా పల్లె జనాలకు మాత్రం చిలక రాజే పెద్ద జ్యోతిష్కుడు. చిలకరాజు కార్డుముక్క తీస్తే దానిని చూసి జాతకం చెబుతాడు. పల్లె జనం అదివిని ఆనందంతో మైమరచి పోతుంటారు.

## పురోహితుల ఘడియలు..



సంతకు వెళ్లాం..కావాల్సినవి తీసుకున్నాం..ఇంతేనా అనుకుంటే సరిపోతుంది. కాగా జనం మాత్రం ఇక్కడికి ఒక పని మీద రావడం లేదు. ముహూర్తాలు చూసుకోవడానికి సంతలను వినియోగించుకుంటున్నారు. అక్కడే ఉండే పురోహితులను కలుస్తున్నారు. స్థానికంగా సంత ఉన్న రోజున ఎక్కడికి వెళ్లకుండా ఇళ్ల వద్దనే ఉంటామని అర్చకులు తెలిపారు. ఇళ్లలో శుభకార్యాలు చేయడానికి ముహూర్తాలు దగ్గరలో ఉన్నాయో లేదో తెలుసుకుని వెళ్లతారని పూజరులు తెలిపారు.

## ఇంటి సామగ్రి..



గ్రామీణ ప్రజలు ఇంటి నిర్మాణం కోసం తలు పు చెక్కలు సైతం కొనుగోలు చేయడానికి సం తనే ఎంచుకుంటున్నారు. ఇక్కడ చౌకగా అం దుబాటు ధరలో దొరుకుతాయని వారి నమ్మ కం. మహారాష్ట్ర, కర్నాటక నుంచి లారీలపై కోసిన తలుపు చెక్కలు తీసుకువచ్చి ఇక్కడ అమ్ముతారు. జతకు రూ.1000 నుంచి 1500 వరకు ఉండటంతో జనం ఎగబడి కొంటారు. వీటిని అధికంగా టేక్మాల్, వట్‌పల్లి, కంకోల్ తదితర గ్రామాలలోని సంతలో ఎక్కువగా విక్రయాలు జరుపుతారు.

## మేలురకం ధాన్యాలు..



పప్పులు, ధాన్యాలు కిరాణ దుకాణాల్లో కొంటే ధరలు అధికంగా ఉంటాయి. అందుకే నిరుపేదల నుంచి మధ్య తరగతి కుటుంబాల వారంతా సంతలో సరుకులు కొనడానికి ఇష్టపడుతున్నారు. అందుకు అనుగుణంగానే సంతలో వివిధ రకాల పప్పులు, ధాన్యాలను విక్రయిస్తున్నారు. రైతులు నేరుగా ఈ సంతల్లో ధాన్యాన్ని విక్రయిస్తుండటంతో మేలురకం ధాన్యాలు ఇక్కడ మనకు లభిస్తున్నాయి. ముఖ్యంగా జనానికి అవసరమైన పెసర, మినుప, కంది పప్పులు, జొన్నలు, రాగులు, గోధుమలు, బియ్యం, అనుములలాంటి ధాన్యాలు విక్రయానికి వస్తున్నాయి. ఇవి తెచ్చిపెట్టిన క్షణంలోనే అయిపోతున్నాయని విక్రయదారులు అంటున్నారు.

## గాజుల గలలలు

ఇంటికి ఆడపడుచులు.. చుట్టాలు వస్తే వారికి గాజులు వేయించి పంపడం తెలంగాణ సంప్రదాయం. ప్రత్యేకంగా ఒక రోజు తీసుకెళ్లి వేయించడం కంటే సంత రోజునే ఇతర పనులతో పాటు గాజులు వేయించేందుకు చుట్టాలను సంతకు తీసుకువస్తారు. సంతలో వెలసిన గాజుల దుకాణాల్లో వారికి కావల్సిన గాజులు వేయిస్తారు. గిరిజన మహిళలు వాడే గాజులు, సంప్రదాయ దుస్తులు సైతం సంతలో చోటు చేసుకుంటున్నాయి.



## రంగురంగుల దుస్తులు..



పల్లె ప్రాంతాల నుంచి జనాలు ఎక్కువగా సంతలో దుస్తులు కొనుగోలు చేయడానికి ఇష్టపడతారు. ఇందుకు ప్రధాన కారణం కారు చౌకగా లభించడమే. సాధారణంగా దుకాణాల్లో దొరికే వాటికి పదుల రెట్ల తక్కువ ధరకు దుస్తులు ఇక్కడ లభిస్తాయి. అందుకే ప్రత్యేకంగా జనం సంత రోజున దుస్తులు కొనడానికి వస్తారు.

## వాహ్ నాటు కోళ్లు..



పట్టణాల్లో బాయిలర్ కోడిమాంసం తిని విసుగెత్తిన జనానికి నాటుకోడి తినాలనే ఉబలాటం ఎక్కువ. ఆ కోరిక తీరాలంటే సంతకు రావాల్సిం దే. ఎందుకంటే పల్లెల నుంచి పెంపకందారులు మొదటగా తమ కోళ్లను తీసుకువచ్చేది వారంతపు సంతలకే. వీటికి ఇక్కడ డిమాండ్ విపరీతంగా ఉంది. వినోదాలు చేసే జనం సంతలు జరిగే రోజున వాటిని కొనుగోలు చేయడానికి వెళ్లతారు.

## పశువుల సంత ఇదో తలమానికం..



సంతకు తలమానికం పశువుల సంత. అందులో ముఖ్యమైనవి ఎద్దులు, గేదెలు. రైతులు ఎంత ఆధునిక వ్యవ సాయం చేస్తున్నా.. ఇంకా ఎద్దులపై మోజు తగ్గడం లేదు. పాల కోసం గేదెలు, ఆవులను పెంచడానికి చాలా మంది ముందుకు వస్తున్నా రు. ఫలితంగా సంతలో పశువులకు విపరీతమైన గిరాకీ పెరిగింది. హర్యానా, పంజాబ్ నుంచి గేదెలు, ఒంగోలు గిత్తలతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం ఎద్దులు అమ్మకానికి ఇక్కడికి తరలిస్తున్నారు.






# జిల్లా అభివృద్ధికి కృషి

- తప్పు చేస్తే చర్యలు తప్పవు
- పదేళ్లు బీఆర్ఎస్ రెసిడెన్షియల్స్‌ను నిర్లక్ష్యం చేసింది
- మేమం వచ్చాక డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచాం
- జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క
- పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కలెక్టర్లు, ఎస్పీ
- ఉట్నూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- స్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- రెండు రోజుల పాటు జిల్లాలో మంత్రి బిజీబిజీ..

**నిర్మల్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్సీ దండే విట్టల్, శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌లతో కలిసి మంత్రి పాల్గొని, విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలోని స్టోర్ రూంను సందర్శించి, కూరగాయలు, సరుకులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. సన్నబియ్యం, విజయ డెయిరీ పాల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వపరంగా ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించి మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు.

వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఇకనుండి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని, కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని అన్నారు. అనంతరం కడెం మండలం గంగాపూర్ వాగుపై 22 కోట్ల 15 లక్షలతో నూతనంగా నిర్మించనున్న వంతెన నిర్మాణానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, వంతెన నిర్మాణానికి దశాబ్ద కాలంగా ఎదురుచూసిన గిరిజన ప్రజల కలను ప్రజా ప్రభుత్వం సహకారం చేసిందని అన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.







# కామన్ డైట్ విద్యార్థుల భవిష్యత్ కోసమే

**ఉట్నూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**
గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడంతో పాటు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఉట్నూర్‌లో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, భవనాల ప్రారంభోత్సవం కార్యక్రమాలకి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి సీతక్క ఉట్నూర్ కి రావడంతో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ విఠల్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంట్ ఇన్ చార్జి ఆత్రం సుగుణక్క, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ స్వాగతం పలికారు. మండలంలో పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శంభూగూడ నుండి శివనూర్ గ్రామం వరకు 3 కోట్ల 24 లక్షల రూపాయలతో, లక్కారం నుండి చింతగూడ వరకు 8 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు. అక్కడి నుండి గొండ్ గూడ జీ పంచాయతీలో రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన భవనాన్ని మంత్రి ప్రారంభించి పంచాయతీ సెక్రటరీని సన్మానించారు. అనంతరం మండలంలోని శ్యాంపూర్ లో రూ.12 లక్షలతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కోళ్లఫామ్, చెక్ డ్యాం, పొలంబాట అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. 124 స్వయం సహాయక సంఘాలకు 7 కోట్ల 59 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కు అందించి, ఐటీడీఏ ఆధ్వర్యంలో ఫేస్ 1లో ట్రైకార్ సబ్సిడీ కింద 7.5 లక్షల చెక్కును ఇంద్రవెల్లి ఎఫ్పీఓ సభ్యులకు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ఆశ్రమ, గురుకుల తదితర పాఠశాలల్లో నూతన మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించాలన్నారు. భోజనం విషయంలో నాణ్యత పోలిస్తే సహించేది లేదన్నారు. పౌష్టికాహారాన్ని అందించి విద్యార్థుల సంక్షేమాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. చిన్నారులకు మంత్రి స్వయంగా పౌష్టిక ఆహారాన్ని తినిపించి, గర్భవతులకు శ్రీమంతపు కానుకలు అందజేశారు. అంతకుముందు సెల్ఫీ పాయింట్ వద్ద ఎమ్మెల్యే బొజ్జుతో కలిసి ఫొటో దిగారు. మంత్రి రాకతో పలువురు నాయకులు మంత్రిని కలిసి వినతి పత్రాలను అందించారు. ఉట్నూర్ సాహితీ వేదిక ఆధ్వర్యంలో కవి జాదవ్ మురళీ రచించిన మహా నినాదం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.









## ఆనాడు బాండ్ రాసిచ్చారు
# నేడు మాట నిలబెట్టుకున్నారు

**రూ. 22 కోట్ల అంచనాతో గంగాపూర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి భేష్ అనిపించుకొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**




**కడెం, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

కడెం నది పరవళ్లు తొక్కుతు గంగాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజల రాక పోకలకు అడ్డంకిగా మారింది. వాగు పై బ్రిడ్జి నిర్మించాలని దశబ్దాలా నుంచి ఇక్కడి ప్రజలు అనేక పోరాటాలు చేశారు. రాజకీయ నాయకులను నిలదీశారు. అయినా ఫలితం లేకుండపోయింది.అనేక మంది ఎమ్మెల్యేలు మారిన పరిస్థితి మారలేదు. ఈ నేపథ్యం లోనే గత ఏడాది శాసన సభ ఎన్నికలు వచ్చాయి.కాంగ్రెస్ అభ్యర్థి గా బరిలో దిగిన వెడ్మ బొజ్జు పటేల్ ఆ గ్రామానికి వెళ్లారు. అయితే షరా మామూలుగానే గ్రామస్థులు బ్రిడ్జి సమస్య అయన దృష్టికి తీసుకొచ్చారు. బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇస్తే ఊరు ఊరంతా మీ వెంట ఉంటామని అందుకు లిఖిత పూర్వకంగా బాండ్ పేపర్ రాసివ్వాలని షరతు పెట్టారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడే వెడ్మ భోజ్జు పటేల్ వెంటనే స్పందించారు. వంద రూపాయల స్టాంప్ పేపర్ పై రాసిచ్చారు. తాను గెలిచిన ఏడాది లోనే బ్రిడ్జి నిర్మాణనికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్థానని హామీ ఇచ్చారు. అనుకున్నట్టే మాట నిలబెట్టుకొన్నారు. ప్రభుత్వం





తో చర్చలు జరిపి, క్షేత్ర స్థాయి పరిస్థితులు వివరించి బ్రిడ్జి నిర్మాణానికి రూ.22కోట్ల 15 లక్షలు మంజూరు చేయించారు. శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ దండే విట్టల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాది కాలంలోనే మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను ఈ ప్రాంత ప్రజలు అభినందించారు. బ్రిడ్జి శంకుస్థాపనకు మంత్రి, అధికార యంత్రాంగంతో కలిసి గ్రామానికి రావడంతో గ్రామస్థులు పులకరించిపోయారు. నది ఒడ్డున బ్రిడ్జి నిర్మాణనికి మంత్రి శకుస్థాపన చేసారు.



## మల్టీ జోన్-1లో
# ఐదుగురు సీఐల బదిలీ

**నిర్మల్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

మల్టీ జోన్-1లో ఐదుగురు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్లకు పోస్టింగ్‌లు ఇచ్చారు. కొంతకాలంగా వెయిటింగ్ లో ఉన్న ఐదుగురు సిఐ లకు బదిలీ, పోస్టింగ్ లు ఇచ్చారు. ఈ మేరకు ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముగ్గరికి పో స్టింగ్ ఇవ్వగా... ఒకరికి నిజామాబాద్ మరొకరికి రామగుండంలలో పోస్టింగ్ ఇచ్చారు. ఏ.వెంకటేశ్వర రావు ను బోథ్ సీఐ గా నియమిస్తూ ఉత్తర్వులు నిలబడ్డాయి. పాండే రావు ము ఆదిలాబాద్ డిసిఆర్బి సిఐగా, ఎస్ శ్రీధర్‌ను ఆసిఫాబాద్ సిసిఎస్ సిఐగా పోస్టింగ్ ఇచ్చారు అలాగే కరుణాకర్‌ను రామగుండం సి.ఎస్.బి, ఎం. రమేష్‌ను నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ సిఐగా నియమిస్తూ ఐజి చంద్రశే ఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

# గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**నేడు, రేపు పరీక్షలు - జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలు - 300 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు**

**అభ్యర్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి - జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**

**ఆదిలాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**



గ్రూప్-2 పరీక్ష నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన ట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం శనివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. డిసెంబర్ 15, 16న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 29 సెంటర్లలో 10428 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ తరపున పూర్తి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పా టు చేయడం పేర్కొన్నారు. 300 మంది పోలీస్ సిబ్బందితో పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన ఐదు రూట్లలో సీఐ స్థాయి అధికారి ఇన్చార్జిగా ఉంటూ, ఎస్ఐ స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందో బస్తు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద డిఎఫ్ఎండి, హెచ్‌హెచ్‌ఎండిలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించడం జరుగుతుం దని పేర్కొన్నారు. మహిళ అభ్యర్థులకు ప్రత్యేకంగా మహిళా సిబ్బంది ద్వారా తనిఖీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.. పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యల లేకుండా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ద్వారా బందోబస్తు చర్యలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.. పట్టణంలో అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలకు సంబంధించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అత్యవసరం సమయంలోనైనా అభ్యర్థులు డైల్-100 ద్వారా పోలీసు యంత్రాంగం సేవలను వినియోగించు కోవచ్చని పేర్కొన్నారు.



## ఆదిలాబాద్‌లో..
# అదాలత్‌కు స్పందన

**ఆదిలాబాద్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

లోక్ అదాలత్ లతో రాజిపడ్డదగ్గ కేసుల పరిష్కారంలో ప్రతి ఒక్కరి సహకారం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావ్ అన్నారు. శనివారం డీఎల్ఎస్ఏ కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. రాజీమార్గం ద్వారా కక్షిదారుల మధ్య కేసులను పరిష్కరించి రాజీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావ్ మాట్లాడుతూ.. తెలిసో తెలియకో తప్పులు చేసి కేసుల్లో ఇరుక్కొని కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరుగతున్నారని దీని కారణంగా కోర్టుల్లో కేసుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. వీటిని తగ్గించేందుకు గాను డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో లోక్అదాలత్ ను నిర్వహిస్తు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కారిస్తున్నామన్నారు. జిల్లాలో రాజీపడదగ కేసుల పరిష్కారంలో ఇక్కడి అధికారులు, పోలీసులు, న్యాయవాదులు, కక్షిదారులు అందిస్తున్న సహకారం మరవలేనిదన్నారు. భవిష్యత్తులో కూడా ఇలానే కేసుల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. అన్ని బార్ అసోసియేషన్‌ల కంటే ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు భేష్ అని అభివర్ణించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు శివరాంప్రసాద్, దుర్గారాణి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, ఏఎస్పీ సురేందర్ రావ్ కక్షిదారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో మౌలిక
# సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి

**ఉట్నూర్, డిసెంబర్ 14 (ప్రభాత సమాచారం)**

గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అన్నారు. శనివారం ఉట్నూర్ లో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, భవనాల ప్రారంభోత్సవం కార్యక్రమాలలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. మంత్రి సీతక్క ఉట్నూర్ కి రావడంతో ఖానాపూర్ ఎమ్మెల్యే బోజ్జు పటేల్, ఎమ్మెల్యే విఠల్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణక్క, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ స్వాగతం పలికారు. మండలంలో పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శంభూగూడ నుండి శివనూర్ గ్రామం వరకు 3 కోట్ల 24 లక్షల రూపాయలతో బీటి రోడ్, లక్కారం నుండి చింతగూడ వరకు 8 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు. అక్కడి నుండి గొండ్ గూడ పంచాయతీ కి 25లక్షలతో నూతన నిర్మించిన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం పంచాయతీ సెక్రటరీని సన్మానించారు. మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

